


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ శుక్రవారం 12-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 180 పేజీలు : 4 వెల : రూ 2-00

## అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు - మంత్రి సీతక్క

హైదరాబాద్,అంగన్‌వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు: మంత్రి సీతక్క రాష్ట్రంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో నర్సరీ పాఠాలు బోధించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సీఎం రేవంత్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. మహిళా భద్రత, చైల్డ్ కేర్‌పై అధికారులతో సమీక్షలో ఆమె మాట్లాడుతూ.

దేశంలోనే తొలిసారిగా చిన్నారులకు యూనిఫాంలు అందిస్తామన్నారు. అంగన్ వాడీల్లో చిన్నారుల సంఖ్యను పెంచేందుకు 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' పేరుతో జులై 15 నుంచి వారం రోజుల పాటు కార్యక్రమం చేపడతామన్నారు.

# 'టీజీపీఎస్సీ గ్రూప్ 2, 3 పరీక్షల వాయిదా అవాస్తవం..

### ఆ వార్తలు నమ్మకండి' టీజీపీఎస్సీ స్పష్టం




హైదరాబాద్, జులై 11: తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్-2, 3 పరీక్షలను వాయిదా వేసినట్లు సోషల్ మీడియా లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.పరీక్షలను రీషెడ్యూలు చేసినట్లు వివిధ సోషల్‌మీడియా ప్లాట్ ఫాంలలో వస్తున్న వార్తలలో ఏ మాత్రం నిజం లేదని క్లారిటీ ఇచ్చింది.ఈ రెండు సర్వీసుల పరీక్షలను కమిషన్ వాయిదా వేసినట్లు గత కొన్ని రోజులుగా వివిధ వాట్సప్ గ్రూపుల్లో వెబ్‌నోట్ ఒకటి సర్క్యులేట్ అవుతోంది. గ్రూప్-2 పరీక్షలు నవంబర్ 17, 18న, గ్రూప్-3 పరీక్షలు నవంబర్ 24, 25వ తేదీకి మారాయనేది సదరు నకిలీ వార్తల సారాశం. వీటిని టీజీపీఎస్సీ పేరిట కొందరి నకిలీ వెబ్‌నోట్ సృష్టించి పలు వాట్సప్ గ్రూపుల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు. కమిషన్ ఇలాంటి నిర్ణయం ఏదీ తీసుకోలేదు. ఈ నకిలీ సమాచారాన్ని ఎవరూ నమ్మవద్దని' కమిషన్ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారంగానే పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇప్పటికే జిల్లాల వారీగా పరీక్ష కేంద్రాలను గుర్తించగా.. పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లాల కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.కాగా గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేసి, పోస్టుల సంఖ్య పెంచాలని గతకొద్ది రోజులుగా నిరుద్యోగులు నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై ఇటీవల నిరుద్యోగులు టీజీపీఎస్సీ కార్యాలయం ముట్టడికి యత్నించగా.. పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు కూడా. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రూప్-2 పోస్టులను 2 వేలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ మేరకు పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కానీ అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలను రేవంత్ సర్కార్ తుంగలో తొక్కి, తమకు అన్యాయం చేస్తుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 783 గ్రూప్ 2 పోస్టులతో టీజీపీఎస్సీ గతేడాది గ్రూప్ 2 ఉద్యోగ ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. 2023 జనవరి 18 నుంచి ఫిబ్రవరి 16వరకు దరఖాస్తులు స్వీకరించింది. ఈ పరీక్ష కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్ 2 పరీక్షలు జరగనున్నాయి. ఇప్పటికే మూడు సార్లు ఈ పరీక్షలు వాయిదా పడగా.. ఈసారి ఎట్టిపరిస్థితుల్లోనూ వాయిదా వేయబోమని టీజీపీఎస్సీ తేల్చి చెప్పింది. ఆ షెడ్యూ ల్ ప్రకారంగానే యథాతథంగా పరీక్ష నిర్వహిస్తామని స్పష్టం చేసింది.

# నీట్ వివాదంపై సుదీర్ఘంగా విచారించిన 'సుప్రీం'..

### జులై 18కి వాయిదా



ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ యూజీ పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు గురువారం సుదీర్ఘంగా విచారించింది. అనంతరం తదుపరి విచారణను జులై 18కి వాయిదా వేసింది. మొదట దీనిపై శుక్రవారమే విచారణ చేపడతామని చెప్పినప్పటికీ.. సొలిసిటర్ జనరల్ అభ్యర్థన మేరకు ఇవాళే విచారణ చేపట్టి వాయిదాను పొడగించింది. ఈ వ్యవహారంపై ఎన్టీఏ (ఔం), కేంద్రం ఇప్పటికే తమ స్పందనలు తెలియజేశాయని చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ పేర్కొన్నారు. పిటిషనర్ల తరఫున వాదిస్తున్న న్యాయవాదులు.. కేంద్రం, ఎన్టీయే సమర్పించిన అఫిడవిట్‌లను ఇంకా అందుకోలేదని న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గమనించింది. వాటిని పరిశీలించేందుకు వీలుగా విచారణను జులై 18కి వాయిదా వేస్తున్నట్లు చీఫ్ జస్టిస్ చెప్పారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని కచ్చితమైన ఆధారాలు లేవని కోర్టుకు తెలిపింది. కొన్ని సెంటర్లలో మాత్రమే పరీక్ష పేపర్ లీక్ జరిగినట్లు వెల్లడించింది. లీకైన నీట్ పేపర్ బిహార్‌లోని ఒక్క పరీక్ష కేంద్రానికే పరిమితమైందని.. దేశమంతటా కాదని సీబీఐ కూడా సుప్రీం కోర్టుకు తెలిపింది.సోషల్ మీడియాలో కూడా ఇది వ్యాప్తి చెందలేదని చెబుతూ.. ఇందుకు సంబంధించిన వివరాలను సీల్డ్ కవర్‌లో కోర్టుకు అందజేసింది. ఔం భద్రతను వివరించడానికి ప్రశ్నపత్రం ముద్రణ, రవాణా, పంపిణీకి సంబంధించిన ప్రోటోకాల్‌లను కూడా వివరించింది.అయితే పేపర్ లీకేజీపై కోర్టు మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. కొందరు చేసిన తప్పుతో లక్షల మంది జీవితాలు ప్రభావిమయ్యాయని పేర్కొంది. పరీక్షను మళ్లీ జరిపేందుకు లీకేజీ పరిధి ఎక్కడి వరకుందో తెలుసుకోవాలని సూచించింది. సంబంధిత పత్రాలను సమర్పించాలని ఎన్టీయే, కేంద్రం, సీబీఐలను ఆదేశించింది.

# బురద చల్లడం ఆపి...ఓటమిని సమీక్షించుకోండి: మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ జూలై 11:అధికారం కోల్పోయి ఏడు నెలలైనా బీఆర్ ఎస్ పార్టీ పెద్దలు ఇప్పటికీ భ్రమల లోకం నుంచి బయటకు రాలేకపోతున్నారుఅని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తీవ్రంగా విమర్శించారు.గురువారం గాంధీభవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల భంగపాటు తర్వాత లోపం ఎక్కడుందో సమీక్షించుకోవాల్సింది పోయి ప్రభుత్వంపై బురద చల్లడంపైనే దృష్టి పెట్టారు. ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రభుత్వ లోటుపాట్లను ఎత్తిచూపితే స్వాగతిస్తాంఅని అన్నారు. నిస్పృహతో కూడిన ప్రకటనలతో గందరగోళాన్ని కప్పిపుచ్చుకోవడం వల్ల ప్రజయోజనం ఉండదు అని సూచించారు. రాజకీయ పార్టీల గెలుపు ఓటములను ప్రజలే నిర్ణయిస్తారు. వారి అభిమానం ఉన్నంతకాలమే ఏ రాజకీయ పక్షమైనా కొనసాగుతుంది.అని అన్నారు.ఇంత జరిగినా పార్టీ అధినేత కేసీఆర్ తీరులో ఏమాత్రం మార్పు రాలేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. అధికారంలో ఉన్నన్నాళ్లు సచివాలయానికి రాకుండా నివాసం నుంచే పాలన సాగించారు. ఎన్నికల్లో తిరస్కరణకు గురయ్యారు. కనీసం ప్రతిపక్ష నేతగానైనా ఆయన జనం మధ్యకు వెళ్తారనుకున్నాం. కాని ఇంట్లోనే కూర్చుని కార్యకర్తలను తనవద్దకు రప్పించుకుంటున్నారుఅని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ యాదృచ్ఛికంగా అధికారంలోకి వచ్చిందని ఇప్పటికీ ప్రచారం చేస్తుండటం వాళ్ల ఆలోచనలో ఏమాత్రం మార్పు రాలేదని తెలిసిపోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 64 స్థానాలు గెల్చుకుంది. బీఆర్ ఎస్ కు దక్కింది 39 మాత్రమే. 25 సీట్ల ఆధిక్యతను మర్చిపోతున్నారు. లోక్ సభ ఎన్నికల్లో 2019 లో 9 స్థానాలు గెల్చిన ఆ పార్టీ సున్నాకే పరిమితమైంది. ఇది ప్రజలిచ్చిన తీర్పు కాదా? అయినా ఓటమితో దిష్టి తొలగిందని సమర్థించుకోవడం ఏంటి? అని అన్నారు.మళ్లీ అధికారంలోకి వచ్చి 15 ఏళ్లు అధికారంలో ఉంటామని గాంభీర్యాలకు పోవడం కలల్లో జీవించడం కాదా. అధికారంలో ఉన్న పార్టీ ప్రజలకు ఏలోటూ రాకుండా చూసుకుని మళ్లీ మళ్లీ గెలుస్తాం అనడంలో హేతుబద్ధత ఉంది. నేలమట్టమైన పార్టీని నాలుగున్నరేళ్ల తర్వాత అధికారంలోకి తీసుకొచ్చి 15 ఏళు నిరాటంకంగా పరిపాలిస్తారట. తార్కికతకు దగ్గరగా లేని అందమైన ఊహ అనుకోవాలి అని మంత్రి విమర్శించారు.

# ఎర్రగడ్డలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటన

హైదరాబాద్ జూలై 11 (న్యూస్ పల్స్)బస్తీబాట కార్యక్రమం లో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ వాసవీ బృందావన్ గేటెడ్ కమ్యూనిటీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కమ్యూనిటీ లో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. తరువాత అక్కడ కమ్యూనిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గన్నారు.ఈ సందర్భంగా వాసవి బృందావన్ సభ్యులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తెచ్చారు. డ్రైనేజీ సమస్యలు... లీకేజి సమస్య ను మంత్రి దృష్టికి తేవడంతో తన వెంట వచ్చిన అక్కడే ఉన్న



సంభంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని అధికారులను ఆదేశించారు. రోడ్డుపై అడ్డంగా కరెంట్ స్థంబాలు ఉన్నాయని వాటిని తొలగించాలని చెప్పడంతో ఎలక్ట్రిసిటీ వారిని పిలిచి వాటిని తొలగించాలని కోరారు. అనంతరం స్థానికంగా ఉన్న బ్రిగేడ్ భవనం ముందు పార్కింగ్ సమస్య వాహదరులను ఇబ్బందికి గురి చేస్తుందని చెప్పడంతో.. స్థానిక సీఐ ని పిలిచి పార్కింగ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వాసవి బృందావన్ సభ్యుల సమావేశం కిషన్ రెడ్డి మాట్లాడుతూ నన్ను గెలిపించిన మీ అందరికి ధన్యవాదాలు. ఎప్పుడు ఎలాంటి సమయంలో నైన మీ సమస్యలు తీర్చేందుకు మీ సవాళ్ళను పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తాను. ప్రస్తుతం రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వం గత ప్రభుత్వం కూడా రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారు ఆ అప్పులకు మిత్తులు కూడా కట్టలేని పరిస్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టి వేసాయి గత ప్రభుత్వాలు ప్రభుత్వ ఖజానా ఖాళీ అయింది . కనీస అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్ లకు ఇవ్వడానికి కూడా డబ్బుకు లేవు టెండర్లు ఇవ్వలేక పోతున్నారు. తెలంగాణ లో అత్యధిక శాతం ప్రజలు హైదరాబాద్ లోనే నివసిస్తున్నారు మౌలికమైన వసతుల్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుతత్వం ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వాలు వారి ప్రాధాన్యతల్ని మార్చుకుంటున్నాయని అన్నారు. డిఫెనన్స్, ఐటీ, ఫార్మా, హెల్త్, లాంటి ప్రధానమైన రంగాలకు హైదరాబాద్ హబ్ గా ఉంది పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో పెద్ద ఎత్తునఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రజల మౌలిక వస్తువుల కల్పనకు ప్రభుత్వాలకు కృషి చేయాలి. ఇంట్రెస్ట్రక్చర్ను డెవలప్ చేయాలి అప్పుడే ప్రజల స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు పెరుగుతాయి కానీ ఈ ప్రభుత్వానికి అవేం పట్టడం లేదు ఈ సందర్భంగా ఈ ప్రభుత్వానికి నేను ఇన్ఫాస్ట్రక్చర్ కి సంబంధించిన డెవలప్మెంట్ చేయాలని కోరుతున్నానని అన్నారు.నగరం పెరుగుతుంది కాబట్టి ప్రజల మౌలికవసతుల ఏర్పటుతో పాటుఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ అయినప్పుడే రెండిటినీ బ్యాలెన్స్ చేస్తేనే నగర అభివృద్ధి సాధ్యమవుతుంది

# ఫోన్ ట్యాపింగ్ కేసుతో సంబంధం లేదు

### ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు లేఖ ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

హైదరాబాద్,జూలై11: ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు రాసిన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జూన్ 23న ఆయన జూబ్లీహిల్స్ పోలీసులకు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకు సంబంధం లేదని అందులో పేర్కొన్నారు. జూన్ 26న తాను భారత్‌కు రావాల్సిందని.. ఆరోగ్యం బాగోలేక అమెరికాలో ఉండిపోవాల్సి వచ్చిందని వివరించారు. క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు చెప్పారు. అమెరికా వైద్యుల సూచనతో అక్కడే చికిత్స పొందుతున్నట్లు ప్రభాకర్‌రావు తెలిపారు.నాకు గతంలో ఉన్న మలిగ్నెంట్ క్యాన్సర్‌తో పాటు ఇప్పుడు బీపీ పెరిగింది. నాపై అసత్య ఆరోపణలు చేస్తూ మీడియాకు లీకులు ఇస్తున్నారు. నేను, నా కుటుంబం మానసికంగా ఇబ్బందులు పడుతున్నాం. ఓ పోలీసు అధికారిగా ఎలాంటి తప్పు చేయలేదు. చట్టపరంగా విచారణ జరిపించాలని కోరుతున్నాను. దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నా. టెలీకాన్ఫరెన్స్‌లో, మెయిల్ ద్వారా సమాచారం ఇవ్వడానికైనా సిద్ధం. క్రమశిక్షణ గల అధికారిని.. విచారణ ఎదుర్కొంటా. ఎక్కడికీ తప్పించుకుని పారిపోయే పరిస్థితి లేదు. పూర్తిగా కోలుకున్నాక మీ ముందు హాజరై అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తాను. నా దృష్టికి వచ్చిన సమాచారాన్ని విచారణాధికారికి చెబుతాను' అని ప్రభాకర్‌రావు లేఖలో పేర్కొన్నారు.

# రూ.500 కోట్ల పెట్టుబడితో మైక్రోలింక్ నెట్ వర్క్ పరిశ్రమలుమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ జూలై 11:అమెరికా టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం మైక్రోలింక్ నెట్ వర్క్స్ రూ.500 కోట్ల పెట్టుబడితో తెలంగాణాలో తమ ఎలక్ట్రానిక్, ఇతర ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కు చెందిన పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో మైక్రోలింక్ పరిశ్రల క్లస్టర్ ను ప్రారంభిస్తుందని తెలిపారు. గురువారం నాడు మైక్రోలింక్ గ్లోబల్ ప్రతినిధులు, భారతీయ భాగస్వామి 'పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ శ్రీరంగారావు మంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. వచ్చే మూడేళ్లలో రూ.500 కోట్ల పెట్టుబడితో ఎలక్ట్రానిక్, ఐటీ, నిర్మాణరంగ పరికరాలను ఉత్పత్తి చేస్తుందని శ్రీధర్ బాబు వివరించారు. రానున్న మూడేళ్లలో 700 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. ఇటీవల తన అమెరికా పర్యటనలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ యాజమాన్యంతో జరిపిన చర్చలు ఫలవంతమయ్యాయని అన్నారు. అనంతరం తెలంగాణాలో పెట్టుబడులకు అంగీకరించిందని శ్రీధర్ బాబు తెలిపారు. డేటా ట్రాన్స్ మిషన్, నెట్ వర్కింగ్ కేబుల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, మల్టీ లెవెల్ పార్కింగ్ మిషన్ల ఉత్పత్తిలో మైక్రోలింక్ నెట్ వర్క్స్ గ్లోబల్ లీడర్ గా ఉంది. ఇప్పుడా కంపెనీ పిఎస్ ఆర్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో పరిశ్రమలను ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు.

# తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆశిస్తున్నా: కెటిఆర్

హైదరాబాద్: చంద్రబాబు, నితీశ్ కుమార్ కు చెందిన పార్టీలు మద్దతు ఇవ్వకపోతే మోడీ ప్రభుత్వం గట్టెక్కేదే కాదు. ఆ విషయం అందరికీ తెలుసు. కాగా చంద్రబాబు నాయుడు తన డిమాండ్లను మోడీ ముందుంచి నెరవేర్చుకునే పనిలో ఉన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి రూ. 1 ట్రిలియన్ కోరారని సమాచారం. అంటే లక్ష కోట్ల రూపాయలు. ఈ వార్త బ్లూమ్ బర్గ్ వెబ్ సైట్ ప్రకటించింది. దానికి సంబంధించిన కథనాన్ని మనేకా దోశి అనే జర్నలిస్టు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.జర్నలిస్ట్ మనేకా ట్వీట్ పై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. ప్రాంతీయ పార్టీలను గెలిపించుకుంటే కేంద్రంలో ఎలా చక్రం తిప్పొచ్చో దీని ద్వారా తెలుస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్నారన్నారు. స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని తెలిపారు.లోక్ సభ ఎన్నికలు అయిపోగానే సింగరేణిని బిజెపి ప్రభుత్వం వేలం వేసిందన్నారు కెటిఆర్. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ భూములను తనఖా పెట్టేందుకు సిద్ధమైందన్నారు.

# 24 నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు..!



హైదరాబాద్ : ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం మధ్యాహ్నం వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్‌తో పాటు ప్రభుత్వ విప్‌లు రామచంద్ర నాయక్, ఆది శ్రీనివాస్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఆయా శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ ఆర్థికాంశాల గురించి మంత్రి జూపల్లికృష్ణారావు గురువారం సమీక్షించారు. ఉదయం 11 గంటలకు సమీక్ష ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది.ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కానీ ఎన్ని రోజులు జరుగుతాయనే విషయంపై స్పష్టత రాలేదు. ఈ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. అలాగే.. ముఖ్యమైన రైతు భరోసా పథకంపైనా కీలకమైన చర్చ జరిగే అవకాశం ఉన్నది. అసెంబ్లీలో చర్చించిన తర్వాత విధివిధానాలపై నిర్ణయానికి వస్తామని ఇది వరకే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అలాగే, జాబ్ క్యాలెండర్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ప్రకటించే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి.

# సంపాదకీయం

శుక్రవారం 12-07-2024

## ఆయుధమా... దరిద్రమా....

సరిగ్గా ఉపయోగిస్తే సోషల్ మీడియాను మించిన ఆయుధం లేదు. కానీ తప్పుగా ఉపయోగిస్తే దానంత దరిద్రమూ ఇంకొకటి లేదు. నిజానికి ప్రస్తుతం సోషల్ మీడియా ఎంత దారుణంగా ఉంటుందో రోజూ చూస్తూనే ఉన్నాం. నచ్చని వాళ్లపై ద్వేషాన్ని స్ప్రెడ్ చేయడం, నెగెటివిటీ పెంచడం. లేడీస్‌పై ఇష్టమొచ్చినట్లుగా పోస్టులు చేయడం, సెలబ్రెటీలను బూతులు తిట్టడం. ఇలా సోషల్ మీడియాలో జరిగే అకృత్యాలకి అడ్డు అదుపే లేకుండా పోయింది. కనీసం చిన్న పిల్లలు అనే ఇంగితం కూడా లేకుండా వారిపై కూడా సోషల్ మీడియాలో డబుల్ మీనింగ్ ట్రోల్స్, మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు కొంతమంది దరిద్రులు.ఎవరు ఎటు పోతే ఏంటి.. అతనికి వ్యూస్ కావాలి. అతని పర్వర్షన్ హైలైట్ కావాలి. అందుకు ఏమైనా చేస్తారు.. ఎంతకైనా తెగిస్తారు. సభ్య సమాజంతో పని లేదు.. తమ మైండ్‌లో ఉన్న చెత్తనంతా సోషల్‌మీడియాలోకి డంప్ చేస్తారు. పగలబడి నవ్వుకుంటారు. అందుకు తండ్రీకూతుళ్ల పవిత్ర బంధాన్ని కూడా వాడుకుంటారు. సోషల్ మీడియా ఎంత వికృతంగా తయారైందో.. ఇన్ఫ్లూయెన్సర్ల ముసుగులో ఎలాంటి నరరూప రాక్షసులు ఉన్నారో మరోసారి తెరపైకి వచ్చింది.ప్రణీత్ హనుమంతు వీడియో చాటింగ్. అందులో అతని తూతుంబర్ బ్యాచ్ చేసిన కామెంట్స్. వీళ్ల వల్గర్ కామెంట్స్ ఎంత దిగజారాయో. వాళ్ల సంభాషణ చూసినవాళ్ల మైండ్ ఎలా మారిపోతుంది. ఇప్పుడు సోషల్ మీడియా మైనర్ల చేతిలోకి కూడా వచ్చేసింది. వాళ్లపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో స్పెషల్ గా చెప్పాల్సిన పనిలేదు. ఈ వీడియోలో తండ్రీకూతుళ్ల గురించి అసభ్యంగా మాట్లాడిన ప్రణీత్ హనుమంతు బ్యాచ్.. తమ పిల్లల విషయంలోను అలాగే బిహేవ్ చేస్తారా? ఇలాగే.. వికృతానందం పొందుతారా ? చిన్నపిల్లలపై వీళ్ల పైశాచిక కామెంట్స్ పై సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేగింది. యాక్టర్ సాయి ధరమ్ తేజ్ ట్వీట్ తో మొత్తం ఇండస్ట్రీ దీనిపై డిబేట్ చేసింది. దీంతో సీఎం రేవంత్ దీనిపై సీరియస్ అయ్యారు.. వెంటనే నిందితులపై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. అమెరికా పారిపోతుండగా ప్రణీత్‌ను బెంగుళూరులో అరెస్ట్ చేశారు హైదరాబాద్ పోలీసులు. త్వరలోనే అతడ్ని హైదరాబాద్ తీసుకువస్తారని సమాచారం. ఇప్పటికే ప్రణీత్‌పై పోక్సో సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. చాలా కాలంగా కామెడీ పేరుతో డబుల్ మీనింగ్ డైలాగులు, బూతులతో యూట్యూబ్ సహా సోషల్ మీడియాలో ప్రణీత్ వీడియోలు పోస్ట్ చేస్తున్నాడు. నలుగురు ఐదుగురు ఫ్రెండ్స్‌తో కలిసి ఏదో ఒక టాపిక్ మీద చర్చ పెడుతూ అసభ్యకరమైన కామెంట్లు చేస్తున్నాడు. ఇలానే తాజాగా ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతూ ప్రణీత్ రెచ్చిపోయాడు.ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మొదటిగా హీరో సాయి ధరమ్ తేజ్ దీనిపై ఇండైరెక్ట్‌గా స్పందించారు. సోషల్ మీడియాలో మృగాలు ఎక్కువైపోయాయి.. తల్లిదండ్రులు దయచేసి మీ పిల్లల ఫొటోలు, వీడియోలు ఇందులో పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండండి అంటూ సాయి తేజ్ ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ తర్వాత టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మనోజ్, విశ్వక్ సేన్, అడివి శేష్, కార్తికేయ, సుధీర్ బాబు సహా పలువురు ప్రణీత్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలను కోరారు. సెలబ్రెటీలు వరుసగా పోస్టులు పెట్టడంతో ప్రభుత్వాలు కూడా వెంటనే స్పందించాయి. సదరు యూట్యూబర్‌పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాయి. ఇచ్చిన మాట ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ప్రణీత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే తాను చేసింది తప్పేనని.. అనుకోకుండా అలా వీడియో చేశానంటూ ప్రణీత్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశాడు. దయచేసి తన తల్లిదండ్రులను ఇందులోకి లాగొద్దంటూ రిక్వెస్ట్ చేశాడు. ఈ మేరకు క్షమాపణలు చెబుతూ కూడా ఓ వీడియోను పోస్ట్ చేశాడు. కానీ నువ్వు చేసింది చిన్న తప్పు కాదు పెద్ద క్రైమ్ అంటూ నెటిజన్లు ప్రణీత్ వెంటపడి మొత్తానికి అరెస్ట్ చేయించే వరకూ సోషల్ మీడియాలో పెద్ద ఉద్యమమే చేశారు.మరి అరెస్ట్ ప్రాబ్లమ్ సాల్వ్ అవుతుందా..? కానే కాదు.. ఎందుకంటే దొరికింది ఒక్కరే. ఇలాంటి బ్యాచ్ కుప్పలు తెప్పలుగా ఉన్నారు. వీరు చేసే అరాచకాలకు అనేక మంది ఇన్ఫ్లూయెన్స్ అవుతున్నారు. ఈ పరాకాష్టకు తోడు చిన్న పిల్లలపై అఘాయిత్యాలు. చిన్న పిల్లల్ని బయటకు పంపించాలంటే వణికిపోతున్నారు పేరెంట్స్. అయినా చిన్న పిల్లలపై వల్గర్ లాంగ్వేజ్ ఏంటీ బుద్ధి లేకపోతే సరి.చిన్న పిల్లలపైనే కాదు.. సోషల్ మీడియాలో ఏది పెట్టిన ఇప్పుడు వైరలే అవుతోంది. పెరుగుతున్న టెక్నాలజీతో ప్రపంచంలో ఎక్కడేం జరిగినా క్షణాల్లో తెలుస్తోంది. దీనికి తోడు టాపిక్ ఏదైనా.. మన ఓపినియన్‌ను ఎంచక్కా చెప్పుకునే ఫ్రీడమ్ ఉంది. ట్రెండ్‌కు తగ్గట్టు మారడం.. సోషల్ మీడియాను ఉపయోగించుకోవడం పెద్ద తప్పేమీ కాదు. కానీ ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనో.. ఏం అన్నా తమనేం చేయలేరన్న ధీమా వచ్చేస్తుందో అప్పుడు అన్నీ అదుపు తప్పుతాయి. కామెంట్లు కంట్రోల్ తప్పుతాయి. లేటెస్ట్ గా జరిగింది కూడా అదే.ఇలాంటి ఘటనలు ఎందుకు జరుగుతున్నాయి? ఎందుకు ఇంతలా దిగజారి మాట్లాడుతున్నారు? వాట్సాప్ , ట్విట్టర్ , ఫేస్బుక్ , యూట్యూబ్ ఇలా ప్లాట్‌ఫామ్ ఏదైనా సరే. అన్నింటినీ నెగిటివ్ కోణంలోనే చూస్తున్నారు. ఏదైనా పోస్టు పెడితే దానికి బాధ్యతాయుతంగా కామెంట్ చేసేవారు ఎంతమంది? అయితే బూతుపురాణం.. లేదంటే క్యారెక్టర్ అసోసియేషన్. అదీ కాకపోతే అంతకుమించిన అలిగేషన్స్ చేయడం. అంతేకాని ఆ పోస్టు దేని గురించి.. ? అది నిజమేనా? కాదా? అని ఫ్యాక్ట్ చేసుకునేది లేదు. చేతిలో ఫోన్ ఉంది కదా అని.. రెచ్చిపోవడం మాత్రమే జరుగుతోంది.పచ్చి బూతులతో నిండిపోతున్న పోస్టులను చూస్తే అసలు వారు చదువుకున్న వారేనా అన్న డౌట్ రాక మానదు. ఎందుకంటే సోషల్ మీడియా ఉపయోగిస్తున్నారంటేనే కాస్తో కూస్తో చదువుకున్నవారై ఉంటారు. మరి వారికి ఆ చదువు నేర్పిన సంస్కారం ఇదేనా ? ఎదురుగా లేరు కదా అని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే నొచ్చుకునే మనసులు ఉంటాయి. మొన్నటికి మొన్న ఓ తల్లి పిల్లల పట్ల నిర్లక్ష్యం వహించిందని ట్రోల్ చేశారు. ఆ ట్రోల్స్ భరించలేక ఆ తల్లి చనిపోయింది. అంతకు ముందు గీతాంజలి అనే మహిళ. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక మంది ట్రోల్స్ కి బలవుతున్న వారే. అసలు బూతులు తిట్టే హక్కు ఎవరిచ్చారు ? ఇలాంటి బూతు, రోత కామెంట్లు పెట్టే హక్కు ఎవరిచ్చారు ? ఒక్కసారి ఆలోచించండి. బాధ్యతగా మెలగండి. అన్నింటికంటే ముందు మనం మనుషులమని గుర్తించండి.

# మాకు న్యాయం చేయండి



బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జులై 11 (లోకం తీరు )×ఎంఆర్ఓ కార్యాలయం ముందర బాధితుల ధర్నా.×సుమారు 1000 మంది చిలుకు ధర్నా.×ఇంచార్జి రిజిస్టర్ గా పని చేసిన మండ కిరణ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.జనం వెలుగు బాల్కొండ:మండల కేంద్రమైన బాల్కొండ పట్టణంలోని పలు కుల సంఘాలకు సంబంధించి రావలసిన 5 గుంటల భూమికై గురు వారం తహసిల్దార్ కార్యాలయం ముందర పెద్ద ఎత్తున ధర్నాను నిర్వ హించారు.ఆర్మూర్ సబ్ డివిజన్ ఇం చార్జి రిజిస్టర్ గా పని చేసిన మండ కిరణ్ కుమార్ పై చట్ట బద్ధమైన చ ర్యలు తీసుకోవాలని వారు డి మాం డ్ చేశారు.రిజిస్ట్రేషన్ సేల్ డీడ్ డా క్యుమెంట్ నంబర్ 856/2001 (30/07/2001)1403 సర్వే నంబ రు ఎకరం 16 గుంటలు,1417 సర్వే నంబరులోని 25 గుంటల భూమిని పాడిద లింగన్న మా నల్గురి పేరుతో రిజిస్ట్రేషన్ చేయించాడు.అయిన ప్పటికీ నల్గురి పేరుతో ధరణిలో 0-16 గుంటల భూమిలో, కేవలం 11 గుంటల భూమి మాత్రమే నా మోదు అయినాదని తమకు రావ లసిన మిగితా 5 గుంటల భూమిని ఇప్పించాలని వారు డిమాండ్ చేశా రు.పాడిద లింగన్న బార్య పాడిద నర్సు మునూర్ కాపు (భవాని నగర్)సంఘానికి 0-5 గుంటల భూమి అమ్మిన సేల్ డీడ్ డాక్యు మెంట్ డాక్యుమెంట్ నంబర్ 2739/ 2024(06/04/2024)న బ్ రిజిస్ట్రార్ గా పని చేసిన మండ కిరణ్ కుమార్ రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగింది.మా పేరు ధరణిలో నామోదు కానందున మాకు చెందాల్సిన 0-5 గుంటల భూమిని ఇప్పించాలని ధర్నాను నిర్వహించారు.

తహసిల్దార్ శ్రీధర్ వివరణ. ఆర్మూర్ సబ్ డివిజన్ ఇంచార్జి రిజిస్టర్ గా విధులను నిర్వహించిన మండ కిరణ్ కుమార్ అట్టి భూమిని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తహసిల్దార్ శ్రీధర్ వివరణ ఇచ్చాడు.బాధితులకు రావలసిన 0-5 గుంటల భూమికి సంబంధించిన సమస్య తన పరిదిలోకి రాదని అందుకు బాధితులు జిల్లా రిజిస్ట్రార్ కే గాని లేదా జిల్లా కలెక్టర్ కు తమ మొర పెట్టుకోవచ్చని ఆయన తెలిపాడు.బాధితులకు భూమిని విక్రయించిన పాడిద లింగన్న ప్రస్తుతం లేకపోగా,ఆయన భార్య పాడింది నర్సు వద్దకు ఆర్ఐ పంపి,వాళ్ళకు చెందాల్సిన భూమిని ఇవ్వాలని తెలిపినాం.కాని ఆమె నుండి ఏలాంటి స్పందన రాలేదని ఆయన వివరించాడు.

# చిక్కుల్లో సిద్ధిరామయ్య...



బెంగళూరు, జూలై 11, (న్యూస్ పల్స్) కర్ణాటకలో మరోసారి తీవ్ర రాజకీయ దుమారం రేగింది. ఈసారి ఏకంగా సీఎం సిద్ధరామయ్య, ఆయన కుటుంబంపైనే తీవ్ర ఆరోపణలు రావడం పెను సంచలనంగా మారింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ -ముడా కుంభకోణం కర్ణాటకలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన కుటుంబానికి పాత్ర ఉందని ఆరోపిస్తూ.. ఓ సామాజిక కార్యకర్త పోలీసులను ఆశ్రయించారు. ఈ నేపథ్యంలోని మైసూరులోని విజయనగర్ పోలీస్ స్టేషన్‌లో సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ ఫిర్యాదు చేశారు.ముడా కుంభకోణంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆయన సతీమణి పార్వతమ్మ, కుమారుడు కర్ణాటక ఎమ్మెల్సీ యతీంద్ర కూడా ఉన్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరితో పాటు మొత్తం 9 మందిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణం సీఎం సిద్ధరామయ్య కనుసన్నల్లోనే జరిగిందని ఇప్పటివరకు ప్రతిపక్షాలు తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ ముడా స్కామ్ ద్వారా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ.. భారీగా లబ్ధి పొందారని తాజా ఫిర్యాదులో ఆరోపించారుముడా భూ కేటాయింపుల కుంభకోణంలో సిద్ధరామయ్య భార్య పార్వతమ్మ, ముడా అధికారులతోపాటు మైసూరు జిల్లా కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారుల పాత్ర ఉందని స్నేహమయి కృష్ణ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వెల్లడించారు. వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేశారు. అయితే ముడా అవకతవకలపై ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించిన మైసూరు పోలీసులు.. ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం గమనార్హం.సీఎం సిద్ధరామయ్య, ఆయన కుమారుడు యతీంద్ర రూ. 4 వేల కోట్ల భూ కుంభకోణానికి పాల్పడ్డారని కర్ణాటక బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. సీఎం సొంత జిల్లా మైసూరులో తన భార్య పార్వతమ్మ పేరుమీద చట్టవిరుద్ధంగా రూ.కోట్ల విలువ గల భూములను కేటాయించుకున్నారని.. బీజేపీ నేత ఆర్ అశోక్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణంలో మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారుల ప్రమేయం కూడా ఉందని వాదిస్తున్నారు. అయితే ఈ కుంభకోణం విషయం బయటికి రాకుండా ఉండేందుకు.. ఆ అధికారులను సిద్ధరామయ్య సర్కార్ ఆగమేఘాల మీద ట్రాన్స్‌ఫర్ చేసిందని ఆరోపించారు. ఈ భూ కుంభకోణం వివరాలు పూర్తిగా బయటికి రావాలంటే సీబీఐ లేదా రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణల ప్రకారం.. మైసూరు నగర శివార్లలోని గ్రామీణ ప్రాంతాల్లో సీఎం సిద్ధరామయ్య భార్య పార్వతమ్మకు 3 ఎకరాల 16 గుంటల భూమి ఉంది. అయితే ఆ భూములను సేకరించిన కర్ణాటక ప్రభుత్వం.. వాటికి బదులుగా మైసూరు నగరంలోపల అత్యంత ఖరీదైన ప్రాంతాలైన విజయనగర్, దట్టగల్లీ, జేపీ నగర్, ఆర్టీ నగర్, హంచయా-సతాగల్లీలో.. భూములను కేటాయించింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఎకరం భూమిని ప్రభుత్వం సేకరిస్తే.. నగరంలో అర ఎకరం భూమిని కేటాయించారు. అయితే ముఖ్యమంత్రి కుటుంబానికి అత్యంత ఖరీదైన ప్రాంతాల్లో భూములను కేటాయించాలని ఎవరు సిఫారసు చేశారని బీజేపీ నేత ఆర్ అశోక్ ప్రశ్నించారు. మంత్రివర్గం అనుమతి లేకుండా భూములు కేటాయించే అధికారం ఎవరికి ఉంటుందని.. ముఖ్యమంత్రికి తెలియకుండానే ఇంత భారీ కుంభకోణం జరిగిందా అని నిలదీశారు. అయితే ముడా భూ కుంభకోణం గురించి బీజేపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ఆరోపణలను ఖండించిన ముఖ్యమంత్రి.. తమ కుటుంబానికి ఆ భూములను ఎవరు, ఎలా కేటాయించారో తనకు తెలియదని వెల్లడించారు. అయితే ఈ భూ కేటాయింపులు బీజేపీ ప్రభుత్వ హయాంలోనే జరిగినట్లు తెలిపారు. రింగ్‌రోడ్డుకు సమీపంలో తన భార్య పేరుమీద 3.16 ఎకరాల భూమి ఉన్నది నిజమేనని పేర్కొన్నారు. తమ భూమిని సేకరించకుండానే ముడా అధికారులు అక్కడ లే అవుట్ వేసి.. లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు వివరించారు. చట్ట ప్రకారం తమ భూములకు బదులుగా వేరేచోట భూములు ఇస్తామని ముడా అంగీకరించిందని.. అందులో తప్పేముందని ప్రశ్నించారు. ఇదంతా బీజేపీ అధికారంలో ఉన్నప్పుడే జరిగిందని స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రులకు పరీక్షే

న్యూఢిల్లీ, జూలై 11 (న్యూస్ పల్స్) వన్ నేషన్ ? వన్ ఎలక్షన్" అమల్లోకి వచ్చే వరకు దేశంలో అనునిత్యం ఏదో ఒక మూల ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. యావత్ ప్రపంచం ఆసక్తిగా చూసిన లోక్‌సభ ఎన్నికలు ముగిసాయో లేదో.. ఏడు రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ఫలితాలు ఆయా రాష్ట్రాల్లో ప్రభుత్వాలను తారుమారు చేసే పరిస్థితి లేనప్పటికీ.. ఓ రెండు రాష్ట్రాల్లో మాత్రం ముఖ్యమంత్రులకు అగ్నిపరీక్షగా మారాయి. ఉప ఎన్నికల్లో ఆయా సీట్లు గెలుపొందితేనే ముఖ్యమంత్రి పదవి పదిలంగా ఉంటుంది. లేదంటే సొంత పార్టీలోనే అసమ్మతిని ఎదుర్కొంటూ పదవిని కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. బిహార్‌లోని రుపౌలి, మధ్యప్రదేశ్‌లోని అమర్‌వాడా, పంజాబ్‌లోని జలంధర్ వెస్ట్, హిమాచల్ ప్రదేశ్‌లోని డేహ్రా, హమీర్‌పూర్, నాలాగఢ్, బెంగాల్‌లోని రాయ్‌గంజ్, రాణాఘాట్ దక్షిణ్, బాగ్దా, మాణిక్‌తలా, తమిళనాడులోని విక్రవండి, ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్, మంగళౌర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు జరగ్గా.. హిమాచల్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఈ ఎన్నికల ఫలితాలు గుబులు రేకెత్తిస్తున్నాయి.ఈ రాష్ట్రంలో స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఈ ఏడాది మార్చిలో రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరడంతో ఉప-ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. బీజేపీలో ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్ (డెహ్రా), ఆశిష్ శర్మ (హమీర్‌పూర్, కేఎల్ ఠాకూర్ (నాలాగఢ్) మళ్లీ తమ తమ స్థానాల నుంచే పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి వారు బీజేపీ టికెట్‌పై బరిలోకి దిగగా.. ఈ ముగ్గురినీ ఓడించేందుకు సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు ఏకంగా తన సతీమణి కమలేశ్ ఠాకూర్‌ను డెహ్రా నుంచి బరిలోకి దించారు. హమీర్‌పూర్ జిల్లాకు చెందిన సుఖు, అదే జిల్లాలోని నదౌన్ నుంచి ఎమ్మెల్యేగా ఉండగా.. ఇప్పుడు సొంత జిల్లా కేంద్రం హమీర్‌పూర్ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో గెలుపు తన ప్రతిష్టకు సవాలుగా మారింది. కొద్ది నెలల క్రితం ఈ రాష్ట్రంలో జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుపొందేంత సంఖ్యాబలం ఉన్నప్పటికీ ఓటమిపాలై ఘోర పరాభవాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో తన సతీమణితో పాటు తన సొంత జిల్లాలో గెలిచి తీరాల్సిన అనివార్యత ఏర్పడింది. ఒకవేళ ఉప ఎన్నికలు జరిగిన మూడు సీట్లలో ఓడినా ప్రభుత్వానికి వచ్చిన నష్టమేమీ లేనప్పటికీ.. ముఖ్యమంత్రి సుఖు అసమర్థతను మరోమారు చాటి చెప్పినట్టవుతుంది. ఫలితంగా ఆయనకు పదవీగండాన్ని తెచ్చిపెడుతుంది. అందుకే ఎలాగైనా సరే గెలిచి తీరాలన్న కసితో పనిచేసి, ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.తాజాగా జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 13 నియోజకవర్గాల్లో గెలుపొందుతామని ప్రకటించిన ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ), కేవలం 3 సీట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. పైగా 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 42 శాతం ఓట్లు సాధించి అధికార పీఠాన్ని చేజిక్కించుకున్న ఆ పార్టీ, లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 26 శాతానికి దిగజారింది. సరిగ్గా ఈ తరుణంలో జలంధర్ వెస్ట్ నియోజకవర్గానికి జరిగిన ఉపఎన్నికల్లో గెలుపు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్‌కు అనివార్యంగా మారింది. లేదంటే తలెత్తబోయే రాజకీయ పర్యవసానాలు ఆయనకు తెలుసు. అందుకే బీజేపీ అభ్యర్థి శీతల్ అంగురాల్‌ను ఓడించేందుకు ఆప్ అభ్యర్థి మోహిందర్ భగత్ కోసం సీఎం మాన్ యావత్ ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించుకున్నారు. ఆప్ తరఫున గెలుపొంది సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న శీతల్, లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీలో చేరి జలంధర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి, కాంగ్రెస్ అభ్యర్థి చరణ్‌జీత్ సింగ్ చన్నీ చేతిలో ఓడిపోయారు. బీజేపీలో చేరే క్రమంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది.

# సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీజేఐ





న్యూఢిల్లీ జూలై 11 : సుప్రీంకోర్టులో మల్టీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సహా పలువురు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణంతో ప్రజలకు సులభంగా న్యాయం జరుగుతుందన్నారు. మల్టీ పర్పస్ సెంటర్ 'యాక్సెస్ టూ జస్టిస్ ఫర్ ఆల్' క్యాంపెయిన్‌లో భాగమని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలోని యూకో బ్యాంక్ ఎదురుగా ఉన్న సీ-ఇన్ గేటు సమీపంలో ఈ భవనాన్ని నిర్మించారు.ఫెసిలిటీ సెంటర్ నిర్మాణం వెనుక ప్రధాన ఉద్దేశం ఏంటంటే.. ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులందరూ ఒకే చోట కేసులు నమోదు చేయడానికి, కేసులకు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు వీలుగా నిర్మించారు. దాంతో సేవల్లో నాణ్యత పెరుగనున్నది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సీజేఐపై ప్రశంసలు కురిపించారు. ఆయన ఎప్పుడూ హడావుడిగా ఉంటారని తాను చెప్పగలనని.. ఆయన దేశంలోని న్యాయవాదులకు, కక్షిదారులకు ఏదో ఒకటి చేయాలనుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన వేగం, భవిష్యత్ గురించి ఆలోచనలను చూసి తాము ఆశ్చర్యపోయామని.. ఈ దేశ న్యాయ వ్యవస్థపై ఆయనకున్న నిబద్ధతకు ఈ ఫెసిలిటీ సెంటర్ ఓ ఉదాహరణ అని పేర్కొన్నారు.


## అనంత్ అంబానీ పెళ్లికి బెంగాల్ సీఎం.. మహారాష్ట్ర నేతలతో దీదీ భేటీ

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మహారాష్ట్ర పర్యటనకు వెళ్లనున్నారు. రేపు ముంబైలో జరగనున్న ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ? రాధికా మర్చంట్ వివాహ వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ పర్యటన సందర్భంగా దీదీ మహారాష్ట్ర నేతలతో భేటీ కానున్నారు.ఉద్ధవ్ ఠాక్రే శరద్ పవార్, అఖిలేష్ యాదవ్‌తో విడివిడిగా భేటీ కాబోతున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత వీరితో సమావేశం కానున్న దీదీ.. జాతీయ రాజకీయాలపై చర్చించనున్నారు. 'ముఖేశ్ అంబానీ కుమారుడి పెళ్లి కోసం నేను ముంబై వెళ్తున్నాను. రేపు ఉద్ధవ్ ఠాక్రేతో నాకు అపాయింట్‌మెంట్ ఉంది. అలాగే శరద్ పవార్‌ను కూడా కలవనున్నా. లోక్‌సభ ఎన్నికల తర్వాత వారితో సమావేశం కానున్నాను. రాజకీయ చర్చ ఉంటుంది. సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కూడా అక్కడికి వస్తారు. ఆయన్ని కూడా కలిసే అవకాశం ఉంది' అని సీఎం మమతా బెనర్జీ మీడియాకు తెలిపారు.



## ఇంధన అన్వేషణ, ఉత్పత్తి రంగాల్లో భారీ పెట్టుబడులకు అవకాశం : హర్దీప్ సింగ్ పూరి

న్యూఢిల్లీ జూలై 11 : ఇంధన ఉత్పత్తి, అన్వేషణ రంగాల్లో భారత్‌లో భారీ పెట్టుబడి అవకాశాలున్నాయని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి అన్నారు. ఈ రంగాల్లో 2030 నాటికి భారత్‌లో ఏకంగా 100 బిలియన్ డాలర్ల పెట్టుబడికి అవకాశాలున్నాయని వెల్లడించారు. ఢిల్లీలోని భారత్ మంటపంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.భారత్‌లో ఇంధన వనరుల అన్వేషణ, ఇంధన ఉత్పత్తిలో అవకాశాల గురించి ఈ వేదికపై చర్చ జరిగింది. భారత్‌లోని 26 అవక్షేప బేసిన్లలో ఇప్పటికీ ఇంధన వనరుల అన్వేషణ, వెలికితీతకు అపార అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. మన వద్ద భూగర్భ వనరులు ఉన్నా గతంలో తగినంతగా ఈ రంగాల్లో పురోగతి చోటుచేసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.భారత్‌లో కేవలం పది శాతం అవక్షేప బేసిన్స్‌లో ఇంధన వనరుల వెలికితీత జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇది త్వరలో 16 శాతానికి పెరుగుతుందని మంత్రి వివరించారు. అంతర్జాతీయ సంక్షోభ సమయంలో భారత్ తన చమురు సరఫరాదారును మార్చని పక్షంలో భారత్‌లో ఇంధన ధరలు విపరీతంగా పెరిగి ఉండేవని తెలిపారు. ఇంధన అన్వేషణకు భారత్ శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకుంటోందని, నూతన డేటాను సమీకరించేందుకు రూ. 7500 కోట్లు వెచ్చిస్తోందని పేర్కొన్నారు.



# ప్రేమ, పెళ్లంటూ టార్చర్... అమ్మాయి సూసైడ్

నల్గొండ, జూలై 11,దేశంలో ఎన్ని చట్టాలు వచ్చినా సరే ఆగంతకుల ఆగడాలకు అడ్డు అదుపులేకుండా పోతోంది. ఒక తెలంగాణలోనూ రాష్ట్రప్రభుత్వం షీటీమ్స్, నిర్భయ లాంటి చట్టాలు ఎన్ని తెచ్చినా, నిందితులకు ఎన్ని శిక్షలు వేసిన ప్రేమోన్మాదులు రెచ్చిపోతున్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఒకే వీధిలో ఉండే ఇద్దరు యువకులు ఎదురుగా ఉండే యువతిని అదే పనిగా టార్చర్ పెట్టడం స్టార్ట్ చేశారు. అంతేకాదు పెళ్ళి చేసుకోవాలని ఒకరు, లవ్ చేయాలని మరొకరు అదేపనిగా ఆ యువతిని వేధింపులకు గురిచేశారు.లేదంటే వాట్సాఫ్, ఇన్‌స్టాలో నీ ఫోటోలను మార్ఫింగ్ చేసి పెడతామని బెదిరించారు. దీంతో ఆ యువకుల టార్చర్ భరించలేక ఆ యువతి బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం చింతలగూడెం గ్రామంలో జరిగింది. ఇదే గ్రామానికి చెందిన కొత్త రామలింగం రజిత దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కల్యాణి పాలిటెక్నిక్ కంప్లీట్ చేసి హైదరాబాద్ ప్రైవేట్ ఉద్యోగం చేసింది. కొంతకాలంగా ఆమె ఇంటి వద్దే ఉంటోంది.ఇదే గ్రామానికి చెందిన ఆరూరి శివ, కొమ్ముకోయిన మధులు స్థానికంగా ప్రైవేట్ జాబ్ చేస్తున్నారు.ఒకే ఊరు కావడంతో ఇద్దరు కూడా కల్యాణి ఫోన్ నెంబర్‌ను తెలుసుకొని ఆమెకు ఫోన్లు తరుచూగా చేయడం స్టార్ట్ చేశారు. అంతేకాదు ఇద్దరిది ఒకే ఊరు కావడంతో తమ పరిచయాన్ని ఆసరాగా చేసుకొని తనను ప్రేమించాలని శివ, తనను మ్యారేజ్ చేసుకోవాలని మధులు పదే పదే విసిగించడం స్టార్ట్ చేశారు. వీరిద్దరి టార్చర్ భరించలేని కల్యాణి వారిద్దరిని రిజెక్ట్ చేసింది. వారి నెంబర్లు బ్లాక్ లిస్ట్‌లో పెట్టింది. దీంతో శివ, మధు ఇద్దరు కలిసి వారిద్దరి వాట్సాప్‌లో ఆమె డీపీగా పెట్టుకున్న ఫొటోలను తీసుకొని వాటిని తమ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్టేటస్‌గా పెట్టుకుంటామని బెదిరించారు. తాము చెప్పింది వినకపోతే బాగుండదని హెచ్చరించారు. పదే పదే వారిద్దరి టార్చర్ భరించలేక కల్యాణి ఇంట్లో ఎవరు లేని టైమ్‌లో పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడింది.దీంతో వెంటనే గమనించిన స్థానికులు, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు.అనంతరం గ్రామస్తులు, కుటుంబసభ్యులు హుటాహుటీనా మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నల్లగొండలో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కళ్యాణి మృతి చెందింది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు బంధువుల రోదనలు మిన్నంటాయి.మృతురాలి మరణ వాంగ్మూలం జడ్జికి ఇచ్చింది. దీంతో తన మరణానికి కారకులయ్యారని పేర్కొంది. దీంతో మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు పరారీలో ఉండటంతో గ్రామస్తులు సైతం నిందితులను త్వరగా పట్టుకొని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు.

# సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద కారులో చెలరేగిన మంటలు



హైదరాబాద్ : సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. వేగంగా వెళ్తున్న కారులో నుంచి ఒక్కసారిగా దట్టమైన పొగలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన డ్రైవర్ కారును పక్కకు ఆపేశాడు. క్షణాల్లోనే కారులో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రైల్ నిలయం వద్ద ఏర్పడిన ట్రాఫిక్ జామ్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఇంజిన్ వేడి కావడంతోనే మంటలు చెలరేగిసినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ప్రమాదంలో కారు డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదని, ఆయన సురక్షితంగా బయటపడ్డాడని పేర్కొన్నారు.

ఆర్టీసీ క్రాస్ రోడ్డులో నిన్న అగ్నిప్రమాదం

ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీదత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్‌లో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించిన సంగతి తెలిసిందే. పోలీసులు, ఫైర్ సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రాణహానీ జరగలేదు. కాంప్లెక్స్‌లోని ఫ్లాట్ 202, మరో ఫ్లాట్‌లో ఉన్న టప్పర్ వేర్ గోదాంలో రాత్రి 7 గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఆ గోదాంలో ప్లాస్టిక్ ఐటమ్స్ ఉండడంతో ఆ ప్రాంతమంతా మంటలు, పొగతో నిండిపోయింది. కాంప్లెక్స్‌లో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడ్డారు. ఆరు ఫైరింజన్లతో 4 గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు.

# వేతనాల కోసం అర్గుల్ రాజారామ్ గుత్ప ఎత్తిపోతల పథకం వద్ద నిరసనకు దిగిన కార్మికులు

నిజామాబాద్ ,జూలై 11నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలంలో అర్గుల్ రాజారాం గుత్ప ఎత్తిపోతల పథకం ద్వారా ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఎన్నో వేల ఎకరాల పంటలకు సాగునీరు అందిస్తుంది. ఎత్తిపోతల పథకం నందు పనిచేసే కార్మికులకు మాత్రం కాంట్రాక్టర్లు ఐదు నెలల నుండి వేతనాలు చెల్లించక ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మికులు ఎత్తిపోతల పథకం ముందర నిరసన వ్యక్తం చేశారు. ఇందులో పని చేసే 19 మంది రవి ఎంటర్ప్రైజెస్ కింద 2008 కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ అయ్యారు. రవి ఎంటర్ప్రైజెస్ కిషోర్ రెడ్డికి బాధ్యతలను అప్పగించగా కిషోర్ రెడ్డి తమిళనాడుకు చెందిన కన్నన్ కాంట్రాక్షన్ కంపెనీ కి కాంట్రాక్టును అప్పగించడంతో కన్నన్ ఏజెన్సీ వాళ్ళు ఐదు నెలల నుంచి డబ్బులు ఇవ్వకపోవడమే కాకుండా డబ్బులు అడిగితే దూషణలు చేస్తున్నారని భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని జీతాలను ఇప్పించి తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

# నదీజలాల సద్వినియోగంపై చర్చించాలి !

అమరావతి/హైదరాబాద్,జూలై11: ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినయోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించు కోవడం, నిర్వహించుకోవడం అవసరం.అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ద చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదవారి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగిం చారు. ఇది వాంఛనీయం కాదు. జగన్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడ్డ తొలినాళ్లలో నీటి వాటాలను సహేతుకంగా పంచుకుంటామని, కలసి పోతామని ప్రకటించారు. కానీ ఆ స్ఫూర్తి ఎక్కడా కానరాలేదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయించిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి

**పరస్పర అవగాహనతో ముందుకు సాగాలి**
**సముద్రంలోకి వృధాగా పోకుండా చూడాలి**

కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందుకోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శతృవుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకలు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రంలోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మీకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముం దని ఎపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి.నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రామిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరంగీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.

# అటవీభూముల్లో మొక్కల పెంపకం

## వనమహోత్సవానికి జిల్లా అటవీశాఖ సన్నద్ధం

ఆదిలాబాద్,జూలై11: ఈ ఏడాది జిల్లాలో హరితహారం కింద అటవీశాఖ ఆధ్వర్యంలో మొక్కల ను పెంచేందుకు ప్రణాళికలు తయారు చేశారు. వనమహోత్సవంలో భాగంగా అటవీ ప్రాంతాల్లోని పలుచగా ఉన్న చోట, ఇతర ప్రాంతాల్లో లక్ష మొక్కలను నాటేందుకు అటవీశాఖ అధికారుల చర్యలు తీసుకుంటు న్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలు ఇప్పుడిప్పుడే అడపాదడపా కురుస్తోండడంతో అధికారులు మొక్కలు నాటేందుకు సిద్ధమయ్యారు. ఈ విడతలో వివిధ శాఖల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలను నాటాలని అధికారులు నిర్ణయించారు. అటవీశాఖ,డీఆర్‌డీవో ఆధ్వర్యంలో మొక్కలను నాటాలని లక్ష్యంగా ఎంచుకోగా పలు ప్రభుత్వ శాఖలకు సైతం లక్ష్యాలని నిర్దేశించారు. ఇందుకు అవసరమైన మొక్కలను వివిధ శాఖల ఆధ్వర్యంలో నర్సరీల్లో సిద్ధం చేశారు. అటవీశాఖ ఆధ్వర్యంలో నర్సరీల్లో వివిధ రకాల మొక్కల పెంపకాన్ని చేపట్టడానికి డీఆర్‌డీవో,మున్సిపల్, ఐటీడీఏ ఆధ్వర్యంలో సైతం వివిధ రకాల మొక్కలను పెంచుతున్నారు. ఈ విడతలో మొక్కలు నాటాల్సిన ప్రాంతాలను ముందుగానే గుర్తించిన అధికారులు ఏయే ప్రాంతాల్లో ఎలాంటి మొక్కలు నాటాలనే వాటిని గుర్తించి వాటిని నర్సరీల్లో సిద్ధం చేశారు. ప్రజలు ఇండ్లలో పెంచుకు నేందుకు అవసరమైన మొక్కలను సైతం నర్సరీల్లో పెంచారు. ప్రజలకు అవసరమైన మొక్కలను ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలు చేసేందుకు సైతం చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లోని వివిధ ప్రాంతాల్లో టేకు, సీతాఫల్, మలబార్, వేప, కల్పేతర మొక్కలు, ప్రతి ఇంటికి వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వీటితో పాటు ఆదిలాబాద్ మున్సిపాలిటీ, వ్యవసాయశాఖచే రైతులు భూముల్లో, ఎక్సైజ్ శాఖ, పంచాయతీ శాఖ,పోలీస్ శాఖ నీటిపారుదల శాఖల ఆధ్వర్యంలోమొక్కలు నాటేందుకు ప్రణాళికల సిద్ధం చేశారు. ఇతర ప్రభుత్వశాఖలైన పౌరసరఫరాలు, బీసీ సంక్షేమం, విద్యాశాఖ, మార్కెటింగ్, ఎస్సీ కార్పొరేషన్, దేవాదాయ శాఖ, మైనార్టీ, ఆర్టీ సీ, విద్యుత్, పరిశ్రమలు, పశు సంవర్ధక, మహిళా శిశు సంక్షేమం, వైద్య శాఖ ఆధ్వర్యంలో మొక్కలను నాటేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

# అటవీ సంపదను పునరుద్దరించుకోవాలి

## ప్రతి ఒక్కరూ కనీసం 20 మొక్కలు నాటాలి అప్పుడే లక్ష్యం చేరుకోగలం

నిజామాబాద్,జూలై11: రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం ప్రకారం పచ్చదనాన్ని 33 శాతానికి చేరాలంటే జిల్లాలో ప్రతి ఒక్కరూ 20 మొక్కలు నాటాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. కేవలం ప్రభుత్వం ద్వారానే ఇది విజయవంతం కాదని, ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అటవీ అధికారులు అన్నారు.అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యం మూలంగా చాలా చోట్ల అడవి తగ్గిపోయింది. పచ్చదనం కాస్తా కనుమరుగై మైదానాలను తలపిస్తోంది. కామారెడ్డి జిల్లా అంటే ఒకప్పుడు సువిశాల అటవీ ప్రాంతం ఇప్పుడు కాస్తా అడవి హరించుకుపోవడంతో వర్షాలు లేక ఏటా అక్కడక్క డ అల్ప వర్షాపాతం సైతం నమోదు అవుతోంది. అటవీ సంపదను పునరుద్ధరించి ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి ప్రభుత్వాలు మొక్కలు నాటే కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. ఏటా లక్షలాది మొక్కలను నాటుతూ పల్లెల్లో పచ్చదనం వెల్లివిరిసే లా చూస్తోంది. ఈసారి వర్షాలు అంచనాలకు తగ్గట్లుగా కురిస్తే నాటిన మొక్క ల్లో 70నుంచి 80శాతం మొక్కలు బతికే వీలుంది. ఈసారి భారీగా మొక్కలు నాటేందుకు నర్సరీల్లో మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం భారీగా చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో చైతన్యవంతులైన ప్రజలు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వాములైతే సంకల్పం నెరవేరినట్లేనని అధికారులు భావిస్తున్నారు. టేకు మొక్కలతో పాటు వివిధ రకాల పూలు, పండ్ల మొక్కలు, యూకలిప్టస్, కానుగ, వేప, జామాయిల్ తదితర రకాల మొక్కలు కొద్ది రోజుల్లోనే నాటేందుకు సిద్ధం కానున్నాయి. మొక్కలు నాటడంలో కొన్ని శాఖలు విఫలం అయ్యాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈసారి మా త్రం అలాంటివి పునరావృతం కాకుండా పటిష్టవంతమైన చర్యలు తీసుకుంటున్నారు. నాటిన మొక్కలను బతికించుకునేందుకు ప్రభుత్వం ఈసారి ప్రత్యేకంగా దృష్టి సారించింది. వానలు సంవృద్ధిగా కురిసే అవకాశం ఉందన్న అంచనాల నేపథ్యంలో నాటిన మొక్కలకు జీవం పోసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయి.

# రుణంపైనే ఆధారపడ్డ రైతన్నల సేద్యం

## సకాలంలో రునాలు అందక తంటాలు

కరీంనగర్,జూలై11: పంటరుణాల పంపిణీలో జగిత్యాల జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా నిబంధనల ప్రకారం పంటరుణం తీసుకునే ప్రతిరైతుకు కిసాన్‌క్రెడిట్ కార్డును ఇవ్వాలి. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి. వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, దీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరివ్వాల్సి ఉంటుంది.

# గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలి

## వనమహోత్సవంలో అంతా పాల్గొనాలి

కామారెడ్డి,జూలై1: వాతావరణంలో అసమానతలు తొలగించేందుకు పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు పెంపకం తప్పనిసరి అని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ తెలిపారు. పర్యావరన హితం కోసం మొక్కలు నాటడడంలో ప్రతి ఒక్కరూ మమేకం కావాలని అన్నారు. ఇది లాభాపేక్ష లేని కార్యక్రమంగా చూడాలన్నారు. వర్షాలు సకాలంలో రావాలన్నా ప్రజలంతా మొక్కల పెపంపకంలో భాగస్వాములు కావాలన్నారు. అధికారులు,ప్రజాప్రతినిధులు ఏదైనా గ్రామాన్ని దత్తతగా భావించి పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని అన్నారు. వ్యాపార దృక్పథంతో చూడకుండా సమాజానికి ఏదైనా పది కాలాల పాటు మేలు కలిగేలా ఉండే ఇలాంటి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని భావితరాలకు పచ్చదనం, ఆరోగ్యకర సమాజాన్ని అందించాలని అన్నారు. నేషనల్ హైవే అథారిటీ వారికి అటవీ శాఖ వారు మొక్కలు నాటడం చేపడుతారని తెలిపారు. 56 కి.మీ పొడవున్న నేషనల్ హైవే వెంబడి మొక్కలు పెద్ద ఎత్తున నాటడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ప్రతీ గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేసి మొక్కలను పెంచుతున్నారని అన్నారు.

# ప్రేమ వివాహం కాదన్నందుకు అక్కసు

## దంపతులను దారుణంగా హత్య చేసిన దుండగుడు
## నిందితుడి కోసం పోలీసులు ముమ్మర గాలింపు

వరంగల్,జూలై11: వరంగల్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ప్రేమ వివాహాన్ని కాదన్నందుకు ఓ యువకుడు ఉన్మాదిగా మారి యువతి తల్లిదండ్రులను హతమార్చాడు. ఈ ఘటన చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు శ్రీనివాస్(45), బానోతు సుగుణ (40) దంపతులు పదహారు చింతల తండాలో నివాసముంటున్నారు. వారి కుమార్తె దీపికను గుండెంగ గ్రామానికి చెందిన బన్నీ అనే యువకుడు గత నవంబర్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. జనవరిలో యువతి తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు ఇరువర్గాలకు కౌన్సెలింగ్ ఇచ్చి ఆ యువతిని తల్లిదండ్రులతో పంపించారు. అప్పటి నుంచి యువతి ఇంటి వద్దే ఉంటూ హనుమకొండలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారనే సమాచారంతో బన్నీ ఉన్మాదిగా మారాడు. గురువారం తెల్లవారుజామున పదునైన ఆయుధంతో ఇంటి ముందు నిద్రిస్తున్న శ్రీనివాస్, సుగుణ దంపతులపై దాడికి పాల్పడ్డాడు. సుగుణ అక్కడి కక్కడే మృతిచెందగా.. శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన కుటుంబసభ్యులు నర్సంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ మృతిచెందాడు. ఈ ఘటనలో దీపిక, ఆమె సోదరుడు మదన్‌లాల్ కూడా గాయపడ్డారు. వారిని మెరుగైన వైద్యం కోసం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. సమాచారం అందుకున్న నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ సీఐ చంద్రమోహన్ పర్యవేక్షణలో చెన్నారావు, గూడూరు, నెక్కొండ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని గ్రామంలో బందోబస్తు నిర్వహించారు. ఇదిలావుంటే నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఉద్రిక్తత నెలకొంది. హత్యకు గురైన వారి శవాలకు నర్సంపేట ప్రభుత్వ హాస్పిటల్లో పోస్ట్ మార్టం కోసం తీసుకుని వచ్చారు. దీంతో మార్చురీ దగ్గరకు బంధువులు భారీగా చేరుకున్నారు. అవాంఛీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీగా మోహరించారు. బాధితులకు న్యాయం చేయాలంటూ మార్చురీ దగ్గర బంధువులు ఆందోళన దిగారు. మార్చురీ దగ్గర మృతుల బంధువుల ఆర్తనాథాలు మిన్నంటాయి. మరోవైపు డబుల్ మర్డర్ కేసులో పోలీసులు విచారణ కొనసాగుతోంది. ఉన్మాది దాడిలో గాయపడిన దీపిక, ఆమె సోదరుడికి చికిత్స అందిస్తున్నారు. నిందితుడు నాగరాజును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అదే ఊరులో ఉన్న నాగరాజు స్నేహితులు హత్యకు సహకరించాడని బాధితుల బంధువులు వారిపై దాడికి యత్నించారు. పరారైన నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. పోలీసులు కేసు విచారణను వేగవంతం చేశారు.

# గ్రూప్-2, గ్రూప్-3 ఉచిత కోచింగ్ ప్రారంభం

నిజామాబాద్, జూలై 10 : నిజామాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అహ్మదీ బజార్‌లో గల ఉర్దూ ఘర్ లో గ్రూప్ -2, గ్రూప్ -3 అభ్యర్థులకు ఉచిత కోచింగ్ తరగతులు ప్రారంభం అయ్యాయని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు. గ్రూప్-2 లో 783 పోస్టులు, గ్రూప్-3 లో పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయనుందని, వీటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిపుణులైన అధ్యాపకుల ద్వారా గ్రూప్స్ పరీక్షల శిక్షణ అందించబడుతోందని తెలిపారు. శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు (45) రోజుల పాటు కొనసాగుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం ఫోన్ నంబర్లు: 99489-56994, 97003-51786 లకు సంప్రదించాలని సూచించారు.

# సినిమా తీరు

## సోషియో ఫాంటసీ చిత్రలకు బహుళ ఆదరణ

### ఇది ఈ నేల గొప్పతనమన్న నటి మంచు లక్ష్మి

శక్తిమంతమైన సోషియో ఫాంటసీ కథల్ని తీసి ప్రేక్షకులకు చూపిస్తున్నామంటే అది మన నేల గొప్పతనమే' అన్నారు నటి మంచు లక్ష్మి.ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కిన చిత్రం 'ఆదిపర్వం'. శివ కంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోన్హా కీలక పాత్రలు పోషించారు. సంజీవ్ మేగోటి దర్శకత్వం




వహించారు. ఎమ్.ఎస్.కె నిర్మాత. తెలుగుతోపాటు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళంలో రూపొందిన ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల హైదరాబాద్‌లో పాటల్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంచు లక్ష్మి మాట్లాడుతూ దేవతగా నటించాలన్నా... దెయ్యం పాత్ర అయినా ఈమధ్య నన్నే సంప్రదిస్తున్నారు. 'యక్షిణి' అనే వెబ్ సిరీస్ చేశాను. చాలా మంచి స్పందన వచ్చింది. ఆ వెంటనే 'ఆదిపర్వం' చేశా. ఓ మంచి సోషియో ఫాంటసీ చిత్రమిది. మా బృందమంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేసింది. నేను గతేడాది మొత్తం యాక్షన్ సన్నివేశాల్లో నటిస్తూనే ఉన్నా. అంతగా నాతో యాక్షన్ చేయించారు. మా దర్శకుడు ఓ భగీరథ ప్రయత్నమే చేశాడు. ఇంత భారీ చిత్రాన్ని సీజీతో సహా పూర్తి చేసి వేగంగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుండడం అభినందనీయం' అన్నారు. దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ 'నాగులాపురం నాగమ్మ పాత్రలో అలరిస్తారు మంచు లక్ష్మి. ఆమె ఈ ప్రాజెక్ట్‌లోకి వచ్చాక సినిమా స్వరూపమే మారిపోయింది. ఇంటిల్లిపాదికీ నచ్చే చిత్రమిది' అన్నారు. శివ కంఠంనేని మాట్లాడుతూ 'నేను క్షేత్రపాలకుడి పాత్రలో నటించా. నా మేకప్ కోసమే మూడు గంటల సమయం పట్టేసింది. నేను చేశానని చెబితే తప్ప గుర్తు పట్టలేని విధంగా ఉంటుందా పాత్ర. ఓ మంచి ప్రయత్నంగా ఈ సినిమా నిలిచిపోతుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో గీత రచయిత సాగర్ నారాయణ్, సంగీత దర్శకులు దొంతం ప్రవీణ్, మాధవ్ సైబా, గూడ రామకృష్ణ, బీఎన్ శర్మ, వెంకట్ కిరణ్, జెమినీ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## వరుస ఆఫర్లతో కోమల్ శర్మ దూకుడు


### గోట్ మంచి విజయం సాధిస్తుందని ధీమా

తమిళంలోనే కాకుండా, మాలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లో వరుస ఆఫర్లతో దూసుకెళుతుంది మాజీ మిస్ తమిళనాడు, స్క్వాష్ ప్లేయర్, హీరోయిన్ కోమల్ శర్మ.ప్రస్తుతం తమిళ , మలయాళాల్లో మోహన్ లాల్, విజయ్ నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టు చిత్రాలలో నటిస్తున్న ఈ ముద్దగుమ్మ ఈ చిత్రాలతో తన సినిమా కెరీర్ టర్న్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. తమిళనాడులో పుట్టి పెరిగిన కోమల్ శర్మ రెండు సార్లు మిస్ తమిళనాడు కిరీటం దక్కించుకుంది. ఆపై స్క్వాష్ ప్లేయర్‌గా తమిళనాడు తరుపున ఆడి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో చాంఫియన్ షిప్‌లు సైతం గెలిచింది. 2013లో సీనియర్ దర్శకుడు ఎస్.ఏ.చంద్రశేఖర్ దర్శకత్వంలో వచ్చిన 'చట్టప్పడి కుట్రం' అనే సినిమా ద్వారా కోలీవుడ్‌కు పరిచయమైన కోమల్ శర్మ ఆ తర్వాత 'అమైదిపడై-2', 'వైగై ఎక్స్‌ప్రెస్', 'పబ్లిక్', బాలీవుడ్‌లో హంగామా, తెలుగులో అను అనే ఆరేడు చిత్రాల్లో నటించింది. ఎక్కువగా మోహన్‌లాల్, దర్శకుడు ప్రియదర్శన్ చిత్రాల్లో కనిపించి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దగుమ్మ కోమల్ శర్మ. ప్రస్తుతం మోహన్‌లాల్ తొలిసారి దర్శకత్వం వహిస్తూ రూపొందిస్తున్న బరోజ్ , తమిళంలో అగ్ర హీరో విజయ్ నటిస్తున్న కొత్త చిత్రం 'ది గోట్'లో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సందర్భంగా ఆమో ఓ మీడియాతో మాట్లాడుతూ.. 'ది గోట్'లో హీరో విజయ్‌తో కలిసి నటించే






## అందానికే మరో అందం....




## 'అఖండ-2' లో మాజీపై భారీ డైలాగులా?

నటసింహ బాలకృష్ణ 110వ చిత్రాన్ని బోయపాటి శ్రీను దర్శకత్వంలో లాక్ చేసిన సంగతి తెలిసిందే. 'అఖండ'కి సీక్వెల్ గా 'అఖండ-2'ని పట్టాలెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియాలోనే ప్లాన్ చేస్తున్నారు. హిందుత్వ కాన్సెప్ట్ తో తెరకెక్కిన 'అఖండ' నార్త్ కి కూడా బాగా కనెక్ట్ అవ్వడంతో రెండవ భాగాన్ని ఈ రేంజ్ లో ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం బోయపాటి స్టోరీ పనుల్లో బిజీగా ఉన్నారు. బాలయ్య 109వ చిత్రం ముగించుకుని బయటకు రాగానే స్టోరీ సిద్దం చేసి పెట్టాలి. షార్ట్ కట్స్ ట్రై చేసే బస్తీ కుర్రాడు వెంటనే పట్టాలెక్కించాలి. ఈ నేపథ్యంలో ఏమాత్రం సమయం వృద్ధా చేయకుండా బోయపాటి ఆ పనుల్లో బిజీగా ఉన్నారు. తాజాగా సినిమాకి సంబంధించి ఓ ఇంట్రెస్టింగ్ వార్త బయటకు వచ్చింది. సినిమాలో ఏపీ రాజకీయాన్ని టచ్ చేస్తున్నారుట. బ్యాక్ డ్రాప్ స్టోరీ అంతా ఏపీ పాలిటిక్స్ మీదనే నడుస్తుందని..అండర్ కరెంట్ గా హిందుత్వం



బేస్ అయి ఉంటుందిట. దీనిలో భాగంగా కథలో రాజకీయ విషయాలను - డైలాగ్ లను జోడీస్తున్నారుట. అందుతోన్న సమాచారం ప్రకారం ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ డైలాగులు కొన్ని డైలాగులు రాయించాలని బోయపాటి ఫిక్స్ అయ్యారుట. వాటిని బాలయ్య నోట అంతే పవర్ ఫుల్ గా చెప్పించనున్నారుట. గత ప్రభుత్వ పరిపాలనను విమర్శిస్తూ కొన్ని పాత్రలు సైతం తెరపై కనిపించనున్నాయట. బేసిక్ గానే బాలయ్య-బోయపాటి అంటే సినిమాలో రాజకీయ నేపథ్యం కనిపిస్తుంది. వైకాపా పాలనని రాక్షస పాలనగా విమర్శించిన నేపథ్యంలో టీడీపీ పార్టీ సినిమాలో వైకాపాని గట్టిగానే టార్గెట్ చేసే అవకాశం కనిపిస్తుంది. పైగా జగన్ ప్రతిపక్ష హోదా కూడా లేని నేపథ్యంలో ఎటాకింగ్ గట్టిగా చేసే అవకాశం ఉంది. షూటింగ్ ప్రారంభం - సెట్స్ లో 'యానిమల్' యాక్టర్! ఇప్పటికే కూటమి అధికారంలోకి రావడంతో ఏపీలో ప్రత్యర్ధులపై దాడులు జరుగుతోన్న వైనం కనిపిస్తోన్న నేపథ్యంలో 'అఖండ-2' మరింత ఆసక్తికరంగా మారుతుంది. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రగ్యాజైశ్వాల్ ని రిపీట్ చేస్తున్నారుట. 'అఖండ'లో అమ్మడు నటించిన సంగతి తెలిసిందే. అందులో బాలయ్య-ప్రగ్యా మధ్య కెమిస్ట్రీ కూబా వర్కౌట్ అయింది. అందుకే మరోసారి బోయపాటి రిపీట్ చేస్తున్నట్లు కనిపిస్తోంది.

## వినూత్నంగా కిరణ్ అబ్బవరం సినిమా టైటిల్




యువ నటుడు కిరణ్ అబ్బవరం వైవిధ్యమైన కథలను చేస్తూ ముందుకు వెళుతున్నాడు. ఈ కోవలోనే ఇప్పుడు కిరణ్ ఒక భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఈ సినిమాకి ఒక వెరైటీ టైటిల్ ని కూడా పెట్టాడు. ఇంతకీ ఆ సినిమా టైటిల్ ఏంటో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఈ సినిమాకు 'క' అనే ఆసక్తికరమైన టైటిల్ ఈరోజు ప్రకటించారు. టైటిల్ అనౌన్స్ మెంట్ పోస్టర్ లో కిరణ్ అబ్బవరం మేకోవర్ ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమాను చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి దర్శకత్వం కూడా ఇద్దరు చేస్తున్నారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు, ఈ సినిమా కథ ఒక విలేజ్ బ్యాక్ డ్రాప్ తో వస్తోంది. అంతే కాకుండా ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథగా కూడా రూపొందిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ కూడా పూర్తయ్యింది అని చెపుతున్నారు. ప్రస్తుతం ఈ 'క' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి అని చెపుతున్నారు. త్వరలో 'క' సినిమాను తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకురాబోతున్నారు. కొంత విరామం తీసుకొని కిరణ్ అబ్బవరం చేస్తున్న ఈ 'క' సినిమా ప్రకటన ఆసక్తిని రేపుతోంది.

## డెకాఫ్ కాఫీ అంటే ఏమిటి? డికాఫినేటెడ్ కాఫీ గర్భిణీలకు సురక్షితమేనా



కాఫీ ఉదయాన్నే గొప్పగా రుచి ఉల్లాసాన్ని ఇస్తుందని భావిస్తారు. ఉదయం నిద్రలేవగానే చాలా మందికి కాఫీ టీలు తాగందే ఇక ఆరోజు ప్రారంభం కాదు. ఒక్క రోజు కాఫీ తాగలేందటే ఇక ఆరోజు ఏదో పోగొట్టుకున్నట్లు నీరసంగా కనబడుతుంటారు. కాఫీ అంత రుచిగా , ఎనర్జిటిక్ గా చేసేది అందులో ఉపయోగించే కెఫిన్. అయితే ఈ కెఫిన్ గర్భిణీలకు సురక్షితమా అన్నది సందేహం. రెగ్యులర్ గా కాఫీతాగే మహిళలు ప్రెగ్నెన్సీకోసం ప్లాన్ చేసుకునే వారు లేదా గర్భం దాల్చిన వారు కాఫీ తాగడం ఎంత వరకు మంచిది. ఇందులో ఉపయోగించే కెఫిన్ వల్ల ఏదైనా ప్రమాదం ఉందా అనేది తెలుసుకోవాలి.కాఫీ తాగే అలవాటు ఉన్న మహిళలు గర్భవతిగా ఉన్నప్పుడు డెకాఫ్ కాఫీ(డికాఫినేటెడ్ )కి మారుతారు, ఎందుకంటే దాని రుచి వారికి ఉదయాన్నే ఓదార్పు మరియు ఉపశమాన్ని కలిగిస్తుంది. కానీ అది ఏమిటి, మరియు గర్భధారణ సమయంలో డెకాఫ్ కాఫీ సురక్షితమా కాదా ఈ కథనంలో తెలుసుకుందాం.డెకాఫ్ కాఫీ అంటే ఏమిటి?డీకాఫిన్ చేసిన కాఫీ లేదా డెకాఫ్ కాఫీ సాధారణ కాఫీకి సమానం, మరియు ఇది 97% కెఫిన్ మాత్రమే తొలగించబడుతుంది. ఇది ప్రారంభంలోనే జరుగుతుంది, అన్‌రోస్ట్ చేయని, ఆకుపచ్చ కాఫీ బీన్స్ వాటి కెఫిన్‌ను ద్రవంలో ముంచడం ద్వారా సేకరించింది.చాలా డెకాఫ్ కాఫీని స్విస్ నీటి ప్రక్రియను ఉపయోగించి తయారు చేస్తారు. ఈ పద్ధతి 1979 లో అభివృద్ధి చేయబడింది మరియు ఎటువంటి ద్రావకాలను ఉపయోగించకుండా కాఫీ నుండి కెఫిన్‌ను తొలగించడానికి సమర్థవంతమైన మార్గం. కాఫీ బీన్స్ కెఫిన్ లేని ఆకుపచ్చ కాఫీ సారంలో నానబెట్టిబడినది, దీనిలో చాలా కెఫిన్ బయటకు వస్తుంది. ఇది పూర్తయిన తర్వాత, బీన్స్ ను ఎండబెట్టి ప్యాక్ చేయబడుతుంది.డెకాఫ్ కాఫీలో కెఫిన్ కంటెంట్ ఏమిటి?డెకాఫ్ కాఫీ కెఫిన్‌ను తొలగించే మొత్తం ప్రక్రియ ద్వారా వెళుతున్నప్పటికీ, దానిలోని ప్రతి మిల్లీగ్రాములను తొలగించడం అసాధ్యం. దీని అర్థం డెకాఫ్ కాఫీలో ఇంకా తక్కువ మొత్తంలో కెఫిన్ ఉందని, అయితే దానిని డీకాఫీ చేయడానికి ఉపయోగించే పద్ధతిని బట్టి ఈ మొత్తం మారుతుంది.సాధారణ కాఫీతో పోలిస్తే డెకాఫ్ కాఫీలో కనీసం మూడు శాతం కెఫిన్ ఉంటుంది. ఉదాహరణకు, సాధారణ కప్పు కాఫీలో కెఫిన్ మొత్తం 97 మి.గ్రా, అదే కప్పు డెకాఫ్ కాఫీకి 2 మి.గ్రా మాత్రమే ఉంటుంది.సగటున, ప్రతి 8నీళి కాఫీ 3ఎణ నుండి 15ఎణ కెఫిన్ మధ్య ఎక్కడైనా ఉండవచ్చు. ఒక సాధారణ కప్పు కాఫీలో 70 ఎంజి మరియు 140 ఎంజి కెఫిన్ మధ్య ఏదైనా ఉంటుంది.డెకాఫ్ కాఫీలో ఉన్న కెఫిన్ మొత్తం కాఫీ రకం మరియు దానిని తయారు చేయడానికి ఉపయోగించే పద్ధతి ఆధారంగా మారుతుంది. గర్భవతిగా ఉన్నప్పుడు ఏదైనా వినియోగించే ముందు మీరు పరిగణించే డెకాఫ్ కాఫీలో ఉన్న కెఫిన్ మొత్తాన్ని తనిఖీ చేయడం మంచిది.గర్భవతిగా ఉన్నప్పుడు మీరు డెకాఫ్ కాఫీ తాగచ్చా?డెకాఫ్ కాఫీలో ఉన్న కెఫిన్ మొత్తంలో గణనీయమైన తగ్గింపు ఉన్నందున, గర్భవతిగా ఉన్నప్పుడు సాధారణంగా తీసుకోవడం సురక్షితం. అయితే, మితమైన మొత్తంలో తీసుకోవడం చాలా ముఖ్యం. మీరు ఇప్పుడు ఒక కప్పు డీకాఫిన్ చేసిన కాఫీని ఆస్వాదించవచ్చు మరియు మీరు నిజంగా ఒక కప్పును కోరుకుంటే, అందులో ఇప్పటికీ కెఫిన్ కలిగి ఉంటుంది, కాబట్టి మీరు ఎంత వినియోగిస్తారనే దానిపై ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండండి. చాక్లెట్, శీతల పానీయాలు, టీ మరియు ఎనర్జీ డ్రింక్స్ వంటి ఇతర ఆహార పదార్థాలు తక్కువ మొత్తంలో కెఫిన్ కలిగి ఉన్నాయని గుర్తుంచుకోండి. మీరు కాఫీని తీసుకునే రోజున అదే రోజున వీటిలో దేనినైనా తీసుకుంటే, మీరు ఉద్దేశించిన దానికంటే ఎక్కువ కెఫిన్ వినియోగిస్తుంది.గర్భిణీ స్త్రీ రోజుకు ఎంత డెకాఫ్ కాఫీ తాగవచ్చు?గర్భిణీ స్త్రీ కోసం డెకాఫ్ కాఫీ ఉత్తమమైన పరిమాణం రెండు నుండి మూడు కప్పుల వరకు డెకాఫిన్డ్ కాఫీ. ఆదర్శవంతంగా, ఈ మొత్తం రోజుకు 200 ఎంజి కంటే ఎక్కువ ఉండకూడదు.

దీని అర్థం మీరు మీ ఇంటి కోసం కొనుగోలు చేసే డెకాఫ్ కాఫీలో ఉన్న కెఫిన్ మొత్తాన్ని లేదా మీరు కాఫీ షాప్ నుండి కొనుగోలు చేసినప్పుడు మీరు తనిఖీ చేయడం చాలా ముఖ్యం.

## నెదర్లాండ్స్ ఔట్.. స్పెయిన్ తో అమీతుమీ తేల్చుకోనున్న ఇంగ్లండ్



జర్మనీ వేదికగా నాలుగు వారాలుగా ఫుట్బాల్ ప్రేక్షకులను అలరిస్తున్న యూరో కప్ లో టైటిల్ పోరుకు వేళైంది. తొలి సెమీస్ లో ఫ్రాన్స్ ను స్పెయిన్ మట్టికరిపించగా గురువారం ఉదయం జరిగిన రెండో సెమీస్ లో ఇంగ్లండ్ 2-1తో నెదర్లాండ్స్ ను ఓడించి ఫైనల్ పోరుకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్ తరఫున జేవీ సిమన్స్ 7వ నిమిషంలోనే గోల్ చేసి డచ్ జట్టును ఆధిక్యంలోకి తెచ్చాడు. కానీ ఇంగ్లండ్ త్వరగానే పుంజుకుంది. 18వ నిమిషంలో వచ్చిన పెనాల్టీ అవకాశాన్ని హ్యారీ కేన్ సద్వినియోగం చేసుకుని ఆ జట్టుకు తొలి గోల్ అందించాడు .ఆ తర్వాత ఇరు జట్లూ గోల్ కోసం తీవ్రంగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు చేయలేదు. ఇక ఆట ముగుస్తుందనగా 90వ నిమిషంలో ఓలీ వాట్కిన్స్ గోల్ చేసి ఇంగ్లండ్ ను యూరో కప్ ఫైనల్ చేర్చాడు. ఫైనల్ చేరిన స్పెయిన్, ఇంగ్లండ్ శుక్రవారం టైటిల్ పోరులో తలపడనున్నాయి. 12 ఏండ్ల తర్వాత యూరో కప్ ఫైనల్ చేరిన స్పెయిన్ టైటిల్ కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉండగా ఇంగ్లండ్ సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యూరో చాంపియన్ గా నిలవాలని భావిస్తోంది.కోపా అమెరికా ఫైనల్లో కొలంబియాయూరో కప్ తో సమాంతరంగా జరుగుతున్న కోపా అమెరికా టోర్నీలో కొలంబియా జట్టు ఫైనల్ చేరింది. నేటి ఉదయం ఛార్లెంట్ లోని బ్యాంక్ ఆఫ్ అమెరికా స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో కొలంబియా 1-0తో ఉరుగ్వేను ఓడించి ఫైనల్లో అర్జెంటీనాను ఢీకొనేందుకు సిద్ధమైంది. ఈ ఇరుజట్ల మధ్య సోమవారం (జులై 15న) జరుగనుంది. మూడో స్థానం కోసం ఉరుగ్వే, కెనడా తలపడనున్నాయి. కాగా కొలంబియాతో మ్యాచ్ ఓడిపోయాక పలువురు ఉరుగ్వే ఆటగాళ్లు ప్రత్యర్థి జట్టు అభిమానులపై దాడికి దిగారు.

## పాకిస్థాన్‌కు వెళ్లబోనన్న ఇండియా.. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ !

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ నిర్వహించనున్న విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీలో పాల్గొనేందుకు ఇండియన్ జట్టు పాకిస్థాన్‌కు వెళ్లబోదని బీసీసీఐ వర్గాల ద్వారా వెల్లడవుతోంది. దీంతో ఆ టోర్నీ వేదికను మార్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దుబాయ్ లేదా శ్రీలంకలో ఆ టోర్నీని నిర్వహించనున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ వేదికను మార్చాలని ఐసీసీని బీసీసీఐ కోరనున్నట్లు కొన్ని మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి.ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు వచ్చే ఏడాది పాకిస్థాన్ ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉన్నది. 8 జట్లతో కూడిన టోర్నీ షెడ్యూల్‌ను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు త్వరలో ఖరారు చేయనున్నది. లాహోర్‌లో ఏడు మ్యాచ్‌లు, రావల్పిండిలో అయిదు, కరాచీలో మూడు మ్యాచ్‌లు నిర్వహించేందుకు పీసీబీ ప్లాన్ వేసింది. ఇండియా, పాకిస్థాన్ మధ్య హై వోల్టేజీ మ్యాచ్‌ను మార్చి ఒకటో తేదీన లాహోర్‌లో నిర్వహించాలని అనుకున్నారు. కానీ పాకిస్థాన్ వెళ్లేందుకు బీసీసీఐ



సుముఖంగా లేనట్లు తెలుస్తోంది.పాకిస్థాన్‌లో చివరిసారి 2008లో భారత్ టూర్ చేసింది. గడిచిన 16 ఏళ్లలో కేవలం ఒక్కసారి మాత్రమే రెండు జట్లు ద్వైపాక్షిక సిరీస్‌ను ఆడాయి. 2012-13లో చివరిసారి ఈ రెండు జట్ల మధ్య క్రికెట్ సిరీస్ జరిగింది. నిజానికి గత ఏడాది పాకిస్థాన్‌లో జరగాల్సి ఉన్న ఆసియాకప్‌లో ఆడేందుకు ఇండియా వెళ్లేందుకు సిద్ధమైంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.